సర్వే చేసిన రిపోర్టును ఫిబ్రవరి 2వ తేదీ 2025 న ప్రభుత్వం విడుదల చేసింది. కానీ ఈ కులగణన రిపోర్టులో జనాభా లెక్కలు సరిగా లేవు. ఇందులో ముఖ్యంగా బీసీల జనాభా తగ్గడం జరిగింది. సెన్సస్ ప్రకారం పోల్చిన 55 లక్షల జన సంఖ్య తగ్గింది.

ఎలా తగ్గిందో సహేతుకంగా మీ ముందు ఉంచుతున్నాం. తగ్గిన లెక్కలను సాధికారంగా గణాంకాలతో ఈ బహిరంగ లేఖ తో జతపరుచుచున్నాము.

బీసీలకు జరిగిన అన్యాయాలను సరిదిద్దడానికి ప్రత్యామ్నాయ పద్ధతులను పరిశీలించాల్సిన అంశాలను పేర్కొంటున్నాం

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, కుల సర్వేలో వివిధ కారణాల చేత మిస్సయిన లక్షలాదిమందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నమోదుకు అవకాశం కల్పించాలి.

తెలంగాణ రాష్ట్రం నుండి బతుకుదెరువు కోసం ఉపాధి కోసం వలస వెళ్లిన ప్రజలకు అవకాశం కల్పించడానికి ప్రత్యేక మొబైల్ యాప్ ను ఉపయోగించాలి

సర్వేలో అవలంబించిన వివిధ పద్ధతులు ఆశాస్త్రీయంగా జరిగినందున దీనిని తిరిగి పునః సమీక్షించాలి.

పునః సమీక్షలో భాగంగా కంప్యూటర్లలో నమోదు చేసిన డాటా వివరాలను తిరిగి పరిశీలించి ధ్రువీకరించాలి.

స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి చట్టబద్ధత కల్పించడానికి రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేయాలి.

బీసీల అవకాశాలను గండి కొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ను సమీక్షించడానికి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిషన్ వేయాలి.

ధన్యవాదములతో...


కె వి గౌడ్

9/2/25

సోషల్ జస్టిస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్

సెల్: 9700644644.